4న అభయ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

చిక్కడపల్లి: త్యాగరాయ గానసభ ప్రాంగణంలో అభయ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు వీఎస్ కళా జనార్దనామూర్తి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ సూచన మేరకు శృంగేరి పండితుల సమక్షంలో ఈ మహోత్సవం జరుగుతుందన్నారు. కృష్ణశిలతో నిర్మితమైన ఆలయంలో రూపుదిద్దుకున్న రెండున్నర అడుగుల ఆభయ గణపతికి పండితులు ప్రాణప్రతిష్ఠ చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రోత్సహించిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి, కిమ్స్ ఆసుపత్రిల చైర్మన్ బొల్లినేని కృష్ణయ్య, ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలి

ముషీరాబాద్: రిజర్వేషన్ల అంశంపై బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్చలు జరపాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. బీసీ బిల్లు అసెంబ్లీలో పాసై చట్టం చేశారన్నారు. బీసీ బిల్లు అమలు చేయడంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నందున లోతుగా చర్చించి అమలు కోసం పగడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. రెండు బిల్లులు ఉన్న అఖిల పక్షం రిటైర్డ్ జడ్జిలు, బీసీ సంఘాలతో చర్చలు జరపాలన్నారు.

చలో ఢిల్లీ విజయవంతం చేయాలి

బీసీ జన జాగృతి అధ్యక్షుడు మురళీ కృష్ణ



నల్లకుంట: రాహుల్ గాంధీ ఏప్రిల్ 2న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ జన జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు కేపీ. మురళీ కృష్ణ బీసీలకు పిలుపు నిచ్చారు. విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద చేపడుతున్న రాహుల్‌కు బీసీ జాగృతి మద్దతు తెలుపుతుందన్నారు. బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆకట్టుకున్న బాలనాగమ్మ నాటకం



ఫిలింనగర్: ఫిలింనగర్‌లోని ఫిలించాంబర్ రామానాయుడు కళామండపంలో ఉగాది నాటకోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. పొత్తూరి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించే నాటకోత్సవాల్లో సోమవారం ఉయ్యూరుకు చెందిన శ్రీదేవి కళా నాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన బాలనాగమ్మ జానపద నాటకం అలరించింది. బాలనాగమ్మగా వీరమణి, కార్యవర్ధిగా సోమర ఎర్రస్వామి చౌదరి, ఫకీర్‌గా జెట్టి సాంబశివరావు, పులిరాజుగా ముత్యాల నాగేశ్వర్‌రావు, సంగుగా ఇంద్రజ, తిప్పడుగా ఈగ నాగేశ్వర్‌రావు, లచ్చిగా మనుప్రియ, జంగమ దేవరగా రాధాకృష్ణ నటించారు. రంగస్థల కళాకారులను ప్రోత్సహించడంతో పాటు నేటితరం యువతకు, సినీ ప్రేమికులకు రంగస్థల నాటికలను పరిచయం చేసే ప్రయత్నమే ఈ కార్యక్రమం అని సుబ్బారావు తెలిపారు. ఫినిక్స్ ఫౌండేషన్ చైర్మన్ చుక్కపల్లి సురేష్, చుక్కపల్లి అవినాష్, సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణ, చార్టెడ్ అకౌంటెంట్ దేవనాథ్ సూరి పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల ఆక్రమణ నిలిపివేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: హెచ్‌సీయూ భూముల ఆక్రమణ నిలిపివేయాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ (పీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఓయూలో ఆయన మాట్లాడుతూ..హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు విక్రయించి తద్వారా ధనాన్ని ఆర్జించాలనుకోవడం దారుణమన్నారు. వర్సిటీ భూమి కాపాడుకునేందుకు విద్యార్థులు చేస్తున్న ఆందోళనలకు మద్దతు తెలిపారు. విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జి అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌యూ నాయకులు ప్రశాంత్, టోనీ, రవి, శ్రీధర్‌యాదవ్, సురేష్, గోవర్ధన్, మహేష్, గోపి, ఆనంద్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.




హెచ్‌సీయూ భూముల కోసం ఓయూలో పీఎస్‌యూ నిరసన



ప్రసిద్ధిగాంచిన భోలక్‌పూర్ డివిజన్ బడీ మసీదులో సామూహిక ప్రార్థనలు



ముస్లిం చిన్నారులతో ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ



అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగిన సామూహిక ప్రార్థనల్లో ముస్లింలు

ఈద్ ముబారక్

సామూహిక ప్రార్థనలతో కిటకిటలాడిన ఈద్గాలు, మసీదులు



రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినాన్ని సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల పరిధిలోని ఉద్గాలలో ఉదయం సామూహిక ప్రార్థనలు జరిగాయి. అదే విధంగా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోనే అతిపెద్దదైన భోలక్‌పూర్ బడీ మసీదులో సుమారు 10వేల మందికి పైగా సామూహిక ప్రార్థనలు చేశారు. బడీ మసీదు వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పావల్లి, ఇన్‌స్పెక్టర్ రాంబాబు, ఎస్సై లక్ష్మీనారాయణ, చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీరేష్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మజీదు వద్ద హెల్త్ క్యాంప్ నిర్వహించారు.

– ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ బృందం



ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న అరవింద్‌కుమార్ యాదవ్



మాజీ హోంమంత్రి మహమూద్ ఆలీకి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న వి.శ్రీనివాస్‌రెడ్డి



భోలక్‌పూర్ బడీ మసీదు వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి



మైనార్టీ నేత సమద్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ నేత నగేష్‌ముదిరాజ్



గాంధీనగర్‌లో మైనార్టీ మోర్చా నేత ఎండీ మహమూద్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ పావని



గోల్కొండ ఎక్స్ రోడ్డులో జాకీర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు గుర్రం చంద్రకళ, శంకర్



ఫాతిమా మజీద్ కమిటీ చైర్మన్ మహ్మద్ జహంగీర్, మహ్మద్ ఖదీర్‌ల నివాసంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, జైసింహ



భోలక్‌పూర్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, వాజీద్‌హుస్సేన్



అహ్మద్ భక్తియార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, ఎర్ల హరిబాబుయాదవ్



సబర్మతినగర్‌లో మైనార్టీ నాయకులతో బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, ముఠా నరేష్



వై జంక్షన్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్



ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాజకీయ పార్టీల నాయకులు

దొడ్డి కొమురయ్య జయంతి సభ 3న

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: వెట్టిచాకిరీపై తిరగబడ్డ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సభను ఏప్రిల్ 3వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఎస్వీ కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతికి సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, విప్లవ గాయని విమలక్క, ఎస్.వినయ్‌కుమార్‌లు పాల్గొంటారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, రాజేందర్ రెడ్డి, దొడ్డి రమేష్, జి. నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య జయంతి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న భూపతి వెంకటేశ్వర్లు

ఆవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి



బాలకృష్ణ గురుస్వామికి స్వాగతం పలుకుతున్న కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్

నాగోలు: ఆవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని బాలకృష్ణ గురుస్వామి కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తున్న సోమవారం కొత్తపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గురుస్వామికి కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుందర్ నారాయణ, ఠాకూర్ అక్షయ్ సింగ్, ఠాకూర్ అశ్విన్‌సింగ్, శ్రీనివాస్‌రెడ్డి, కొత్త తిరుమల, వెంకట్‌రెడ్డి, తోట మహేందర్ యాదవ్, వీరారెడ్డి, శ్రవణ్‌గౌడ్, శివ నేత తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో బంజారాలకు స్థానం కల్పించాలి



మాట్లాడుతున్న వెంకటేష్ చౌహాన్

పంజగుట్ట: మంత్రివర్గంలో బంజారాలకు స్థానం కల్పించకపోతే కాంగ్రెస్ పార్టీకి నష్టం తప్పదని గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ, గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో లంబాడీల పాత్ర ఎంతో ఉందని, యావత్ బంజారాలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి గెలిపించారని పేర్కొన్నారు. మంత్రివర్గంలో అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ప్రభుత్వం బంజారాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోతే బంజారాలు పార్టీకి దూరమయ్యే అవకాశం ఉందని చెప్పారు. కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్‌గాంధీ, కె.సి.వేణుగోపాల్, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను కలిసి వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు అశోక్ రాథోడ్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి వినతిపత్రాలు ఇచ్చామని, ఇకపై నిరసన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ అధ్యక్షుడు సురేష్‌నాయక్, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్పతి నాయక్, బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్, కొండ్రపల్లి రమేష్, రాజు నాయక్, శివ చౌహాన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ భూములు లాక్కోవడాన్ని ఖండిస్తున్నాం

ముషీరాబాద్: ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి.. ఏడో గ్యారంటీగా తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని నిలబెడతామని.. ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని పీడీఎస్‌యూ తెలంగాణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్వీ శ్రీకాంత్, పి.నాగరాజు ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విలువైన భూములను రేవంత్ ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటోందని అన్నారు. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామికమైన చర్య అని అన్నారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి, పరిశోధన కేంద్రాల కోసం వినియోగించుకోవాల్సిన 400 ఎకరాలను ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం పూనుకుందని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఫ్లెక్సీలు చించిన వారిపై చర్యలు తీసుకోవాలి



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న సాయికృష్ణ

ముషీరాబాద్: ఉగాది, శ్రీరామనవమి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించేసి తమను అవమానించారని రాంనగర్ గుండు ప్రాంతానికి చెందిన సాయికృష్ణయాదవ్ ఆరోపించారు. సోమవారం బీజేపీ అడిక్‌మెట్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఏబీవీపీ నాయకులు సోమవారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట దహనం చేశారు. హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల భూములను విక్రయించవద్దని, విద్యార్థులపై లాఠీచార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శివశంకర్, కోటి, కల్యాణ్, రాజేందర్, అన్వేష్, భాస్కర్, సాయితేజ, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన కళలను కాపాడుకోవాలి

కాచిగూడ: ప్రాచీన కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వక్తలు అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో వసంతోత్సవం పేరిట సోమవారం కూచిపూడి నృత్య ప్రదర్శన యాంపీ థియేటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంస్కార భారతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కేవీవీ శర్మ, సంస్థ అధ్యక్షురాలు పద్మ కళ్యాణ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన పలు నంగీత, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



వసంతోత్సవాలను ప్రారంభిస్తున్న డా. కేవీవీ శర్మ, పద్మ కళ్యాణ్ తదితరులు

పరంపర నృత్య కళాకారులకు సత్కారం



బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్ నెం.10లో ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలో సిద్దార్థ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ప్రసిద్ధి పరంపర అకాడమీకి చెందిన నృత్య కళాకారులను సిద్దార్థ జ్యువెలర్స్ సెలబ్రిటీ డిజైనర్ నాగిని ప్రసాద్‌తో పాటు కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పరంపర కళాకారులు ప్రదర్శించిన పలు నృత్యరీతులు కళాకారులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నాగిని ప్రసాద్ మాట్లాడుతూ మన సంస్కృతి, కళలను కాపాడుతున్న కళాకారులను ఉగాది వేళ సత్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధికారమే జేఏసీ లక్ష్యం

జేఏసీ ఆవిర్భావ సదస్సులో డాక్టర్ విశారదన్ మహారాజ్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధికారం కోసమే జేఏసీని స్థాపించామని జేఏసీ సమన్వయ కర్త డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆనాడు అన్నిపార్టీలు, అన్ని సంఘాలు జేఏసీగా ఏర్పడి ఏ విధంగా పనిచేశాయో అదే తరహాలో నేడు బీసీ, ఎస్సీ, ఎస్టీలంతా జేఏసీగా ఏర్పడి రాజ్యా స్థాపన కోసం ఈ వేదిక ద్వారా కృషి చేయాలని కోరారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్ రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భావ సదస్సు జరిగింది.

◆ ఈ సందర్భంగా డాక్టర్ విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ... తెలంగాణలో 93శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కులు అంతిమంగా రాజ్యాధికారం కోసమేనని అన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చిందే నీళ్ల నిధులు నియామకాలు అనే నినాదంతోనని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు భూమిలేనప్పుడు ఆ నీళ్లు ఎవరి పొలంలో పారాలని ప్రశ్నించారు. పన్నులు కట్టేది. బీసీ, ఎస్సీ, ఎస్టీలైతే దాని ద్వారా వచ్చిన సొమ్మును మాత్రం అగ్రకులాల వారు అనుభవిస్తున్నారని ఆరోపించారు. అందుకే రాజ్యాధికారం కోసమై జేఏసీని స్థాపించినట్లు చెప్పారు.



ఆవిర్భావ సదస్సులో అభివాదం చేస్తున్న జేఏసీ నాయకులు విశారదన్ మహారాజ్, చిరంజీవులు

◆ జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ.... 93శాతం ఉన్న బసీ, ఎస్సీ, ఎస్టీ జనాభాకు రాజ్యాధికారంలో వాటా ఎంత అని ఆయన ప్రశ్నించారు. బలహీన వర్గాల వారంతా ఓట్లేసే యంత్రాలుగా వారికి కనిపిస్తున్నారని విమర్శించారు. అందుకే మన ఓటును మనమే వేసుకుని రాజ్యాధికారాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తిరుమలి, ప్రొఫెసర్ రాజయ్య యాదవ్, దాసోజు లలిత, అశోక్, రాంబాబు నాయక్, తెలంగాణ విఠల్, ప్రొఫెసర్ మురళీమనోహర్, ప్రొఫెసర్ నాగం కుమారస్వామి తోపాటు పలువురు మేధావులు పాల్గొన్నారు.